teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 280 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 19 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

ఎస్సీ వర్గీకరణ కమిషన్ కాలపరిమితి పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ



02

# ఢిల్లీని వెనక్కి నెట్టిన హైదరాబాద్

### పెరుగుతున్న అంతర్జాతీయ పెట్టుబడులు

### గ్రామీణ ప్రాంత ప్రజలూ నగరబాట

హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండంటతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది.

**హైదరాబాద్,ఫిబ్రవరి 18:** దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్-2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు

మిగతా 2 లో



## తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో హైఅలర్ట్



**ఎన్‌కౌంటర్‌లకు నిరసనగా మావోయిస్టులు బంద్‌కు పిలుపు**

**ఈ నేపథ్యంలో అప్రమత్తమయిన బలగాలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఎన్‌కౌంటర్‌లకు నిరసనగా మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో బలగాలు అప్రమత్తమయ్యాయి. చర్ల, పూసుగుప్ప, మరాయిగూడెం, పైడిపల్లి, దుమ్ముగూడెం అటవీప్రాంతంలో

మిగతా 2 లో

## మహాశివరాత్రికి భక్తులకు టిజీఆర్టీసీ ప్రత్యేక బస్సులు



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుభవార్త చెప్పింది. తెలంగాణ నుంచి ప్రముఖ దేవాలయాలకు వెళ్లే వారి కోసం స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. మంగళవారం మంత్రి అధికారిక నివాస గృహంలో


మిగతా 2 లో

## క్యాన్సర్ కేసులు పెరుగుతున్న వేళ కేంద్రం కీలక ప్రకటన



02

## వివిధ ప్రభుత్వ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను సమీక్షిస్తున్న డిప్యూటీ సీఎం



02

## వ్యక్తిగతంగా హాజరై కూల్చివేతలపై వివరణకు ఆదేశం



02

## సైబర్ సేఫ్ స్టేట్‌గా మార్చేందుకు కలిసి పని చేద్దాం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పిలుపు**

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణను సైబర్ సేఫ్ స్టేట్‌గా మార్చేందుకు మనమంతా కలిసి పని చేద్దాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో మంగళవారం నుంచి రెండు రోజుల పాటు 'షీల్డ్ -2025' కాన్‌క్లేవ్ నిర్వహిస్తున్నారు. సైబర్ నేరాలకు పరిష్కారాలను కొనుగొనడమే లక్ష్యంగా జరుగుతున్న ఈ సదస్సును ముఖ్యమంత్రి

మిగతా 2 లో



## మమతా బెనర్జీ వివాదాస్పద వ్యాఖ్యలు



**మహాకుంభ మేళాను.. మృత్యుకుంభ్ అని వ్యాఖ్యానం**

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో కొనసాగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక

మిగతా 2 లో

## సీఈసీ ఎంపికపై కొద్ది గంటలకే రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

**ఎక్స్ వేదికగా రాహుల్ తన అసంతృప్తిని వ్యక్తం**

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): భారత ప్రధాన ఎన్నికల కమిషన్ గా జ్ఞానేశ్ కుమార్ ఎంపికైన కొద్ది గంటలకే ఎంపిక కమిటీలో సభ్యుడైన విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ ఎంపికపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ జరుగుతుండగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం అగౌరవప్రదమైన చర్య

మిగతా 2 లో



## కేసీఆర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్వీట్ల పంపిణీ

**ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేసిన ప్రభుత్వం**

**సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్**



02

## కొత్త రేషన్ కార్డులపై స్పీడ్ పెంచింది తెలంగాణ

**ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డ్స్ ఇవ్వాలని నిర్ణయం**




05




05

## పగడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం

**రూపొందిస్తున్నామన్న భూ భారతి విధివిధానాలు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

## రంజాన్ నేపథ్యంలో ముస్లిం ఉద్యోగులకు ప్రత్యేక రాయితీ

**ఆచారాలను పాటించేందుకు వీలుగా ఒక గంట తగ్గింపు**

తెలంగాణ ప్రభుత్వం రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం ఉద్యోగులు కోసం ప్రత్యేక రాయితీని ప్రకటించింది. వారి మతపరమైన ఆచారాలను పాటించేందుకు వీలుగా రోజువారీ పని సమయాన్ని ఒక గంట తగ్గించి, ముందుగా ఇళ్లకు వెళ్లే అవకాశం కల్పించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతికుమారి తాజా ఉత్తర్వులు జారీ చేశారు.

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): మార్చి 2 నుంచి మార్చి 31 వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ

మిగతా 2 లో

# క్యాన్సర్ కేసులు పెరుగుతున్న వేళ కేంద్రం కీలక ప్రకటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): దేశంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్న వేళ కేంద్రం కీలక ప్రకటన చేసింది. మహిళలకు మరో ఆరు నెలల్లో క్యాన్సర్ టీకా అందుబాటులోకి వస్తుందని కేంద్రమంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ ప్రకటించారు. మరో ఆరు నెలల్లో వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తుందన్నారు. ట్రయల్స్ జరుగుతున్నట్లు వెల్లడించారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ లో మీడియాతో మాట్లాడుతూ ప్రతాప్ రావ్ జాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళలను ప్రభావితం చేసే క్యాన్సర్లకు వ్యాక్సిన్ పరిశోధన దాదాపు పూర్తయ్యింది. ట్రయల్స్ జరుగుతున్నాయి. ఇది ఐదు నుండి ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తుంది. తొమ్మిది నుండి 16 సంవత్సరాల వయస్సు గల బాలికలు వ్యాక్సిన్ వేసుకునేందుకు అర్హులు అని అన్నారు. ఈ వ్యాక్సిన్ రొమ్ము, నోరు, గర్భాశయ క్యాన్సర్లు రాకుండా నిరోధిస్తుందని తెలిపారు.

### పెరుగుతున్న క్యాన్సర్ రోగుల సంఖ్య

అంతేకాకుండా, దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిందని కేంద్రమంత్రి అన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. 30 ఏళ్లు పైబడిన మహిళలు ఆస్పత్రుల్లో స్క్రీనింగ్ చేయించుకుంటారని తెలిపారు. వ్యాధిని ముందస్తుగానే గుర్తించడానికి డేకేర్ క్యాన్సర్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మరోవైపు, క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే మందులపై కస్టమ్స్ సుంకాన్ని కూడా ప్రభుత్వం మాఫీ చేసిందని గుర్తుచేశారు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్య సంరక్షణ కేంద్రాలను ఆయుష్ కేంద్రాలుగా మార్చడంపైనా ఆయన స్పందించారు. ఆస్పత్రులలో ఆయుష్ విభాగాలు ఉన్నాయని ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. దేశంలో ఇటువంటి 12,500 ఆరోగ్య సౌకర్యాలు ఉన్నాయని ప్రభుత్వం వాటి సంఖ్యను పెంచుతోందన్నారు.

# వివిధ ప్రభుత్వ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను సమీక్షిస్తున్న డిప్యూటీ సీఎం

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్ 2025-26 రూపకల్పన కసరత్తులో భాగంగా వరుసగా వివిధ ప్రభుత్వ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను సమీక్షిస్తున్న డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆరోగ్యం, వైద్యం మరియు కుటుంబ సంక్షేమం శాఖ ఉన్నత అధికారులతో బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష చేశారు. ఈ సమీక్షా సమావేశానికి ఆ శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహ, అధికారులు హాజరయ్యారు. ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనం నిర్మాణం సహా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పన, జిల్లా, ఏరియా ఆసుపత్రు అభివృద్ధి, మెడికల్, నర్సింగ్ కళాశాలల వసతుల కల్పన వంటి వాటికి కావాల్సిన నిధుల ప్రతిపాదనపై చర్చించారు. వచ్చేనెలలో ప్రభుత్వం వార్షిక బడ్జెట్ 2025-26 ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో బడ్జెట్ పై కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే అన్ని ప్రభుత్వ శాఖల నుంచి ఆర్థిక శాఖకు బడ్జెట్ ప్రతిపాదనలు అందాయి. రాబడులు, వ్యయాలు, పథకాల ఖర్చులు, ఉద్యోగుల జీతభత్యాలు వంటి వాటిపై ప్రీ బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థిక శాఖ స్వీకరించి సమీక్షలు చేస్తుంది. రహదారులు-భవనాలు, సినిమాటోగ్రఫీ, రవాణా, బీసీ సంక్షేమ శాఖలు, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, దేవాదాయ, టూరిజం, అటవీ శాఖలు సమర్పించిన ప్రతిపాదనలపై భట్టి సమీక్ష నిర్వహించారు. శాఖల వారిగా ప్రీ బడ్జెట్ ప్రతిపాదనలపై వరుస సమీక్షలు నిర్వహిస్తున్న ఆర్థిక మంత్రి భట్టి వార్షిక బడ్జెట్ కు తుది రూపు ఇచ్చే కసరత్తులో నిమగ్నమయ్యారు.

# వ్యక్తిగతంగా హాజరై కూల్చివేతలపై వివరణకు ఆదేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు సంబంధించి నోటీసులిచ్చిన తర్వాత 24 గంటల సమయం కూడా ఇవ్వని హైడ్రాపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఒక కేసులో శనివారం నోటీసిచ్చి ఆదివారం కూల్చివేసిందని వ్యాఖ్యానించింది. ఇది ప్రజా వ్యతిరేకమని, అంతేగాకుండా సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొంది. పటాన్‌చెరులోని ముతంగిలో షెడ్ కూల్చివేతపై వ్యక్తిగతంగా హాజరై, వివరణ ఇవ్వాలంటూ హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ముతంగి గ్రామంలో తన స్థలానికి సంబంధించి ఇచ్చిన నోటీసుపై వివరణ ఇచ్చినా దాన్ని పట్టించుకోకుండా తన షెడ్‌ను హైడ్రా కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ ఎ.ప్రవీణ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ ఇటీవల విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ పార్క్ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారంటూ గాయత్రి మెంబర్స్ అసోసియేషన్ ఇచ్చిన వినతి పత్రాలపై హైకోర్టు ఆదేశాల మేరకు హైడ్రా నోటీసులు జారీ చేసిందన్నారు. దీనిపై భూ మార్పిడి ప్రొసీడింగ్స్, సేల్ డీడ్, పంచాయతీ అనుమతులతో సహా అన్ని వివరాలను సమర్పించినా కూల్చివేత చేపట్టారన్నారు. ఫిర్యాదు చేసిన అసోసియేషన్‌తో పాటు పిటిషనర్‌ను పిలిచి విచారణ చేపట్టకుండా ఏకపక్షంగా హైడ్రా కూల్చివేసిందని తెలిపారు. కూల్చివేతలు చేపట్టిన హైడ్రా ఇన్‌స్పెక్టర్‌పై కూడా పోలీసు కేసు పెట్టామన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి పత్రాలు సమర్పించడానికి తగిన గడువు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. ఒక్కోసారి నోటీసులిచ్చిన మరుసటి రోజే కూల్చివేతలు చేపడుతున్నదని, ఇది సహజ న్యాయ-సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ముతంగిలో కూల్చివేతలపై వ్యక్తిగతంగా హాజరై, వివరణ ఇవ్వాలంటూ హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌కు ఆదేశాలు జారీ చేస్తూ విచారణను ఈ నెల 20కి వాయిదా వేశారు.

# సీఈసీ ఎంపికపై కొద్ది గంటలకే రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

మొదటి పేజీ తరువాయి



అవుతుందన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాహుల్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. సీఈసీ ఎంపిక కమిటీ సమావేశంలో మోదీ, అమిత్‌షాకు అభ్యంతరాల నివేదకను అందజేశాను. కార్యనిర్వాహక వర్గం జోక్యం లేని స్వతంత్ర ఎలక్షన్ కమిషన్‌లో ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషన్‌ను ఎంపిక చేసే ప్రక్రియ కీలకం. ఎంపిక కమిటీ నుంచి సీజేఐను తొలగించడం ద్వారా మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించింది. ఇది ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై లక్షలాది మంది ఓటర్ల ఆందోళనకు కారణమవుతోంది అని రాహుల్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతి నిర్మాతల సిద్ధాంతాలకు కట్టుబడటం, ప్రభుత్వాన్ని జవాబుదారీని చేయాల్సిన బాధ్యత ఒక ప్రతిపక్ష నేతగా తనకు ఉందని రాహుల్ చెప్పారు. కమిటీ కూర్పు, ప్రక్రియను సుప్రీంకోర్టులో సవాలు చేస్తూ వేసిన పిటిషన్‌పై మరో 48 గంటల్లోనే విచారణ జరగాల్సి ఉండగా రాత్రికి రాత్రి ప్రధాని, హోం మంత్రి నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ సైతం సోమవారంనాడు ఇదే రకమైన డిమాండ్ చేసింది. సీఈసీ ఎంపిక ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ఈనెల 19న తుది తీర్పు రానుందనీ, అంతవరకూ సీఈసీ నియామక ప్రక్రియను వాయిదా వేయాలని ఆ పార్టీ కోరింది. అయితే, యథాప్రకారం భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేష్ కుమార్, ఎలక్షన్ కమిషనర్‌గా వివేక్ జోషి పేర్లను త్రిసభ్య కమిటీ ఖరారు చేసింది. ఆ పేర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కమిటీ పంపగా ఆమె వెంటనే ఆమోదించారు.

# ఢిల్లీని వెనక్కి నెట్టిన హైదరాబాద్



మొదటి పేజీ తరువాయి

కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు. అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా.. అదే సమయంలో అందుకు అవసరమైన మౌళిక సదు-పాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది.

2011 జనాభా లెక్కల డేటా ప్రకారం.. రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మ్మొత్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయ-స్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు.

అదే సమయంలో 40 ఏళ్లు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

# సైబర్ సేఫ్ స్టేట్‌గా మార్చేందుకు కలిసి పని చేద్దాం

మొదటి పేజీ తరువాయి



రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే సైబర్ సేఫ్టీలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు షీల్డ్ 2025ని నిర్వహించుకున్నట్లు వెల్లడించారు. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిపుణులు, ఐటీ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోందన్నారు. తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్‌గా మార్చాలని తెలిపారు. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా ఉందని, ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు అని తెలిపారు. ఈ రోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు అని ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుందని చెప్పారు. 24/7 సైబర్ హెల్ప్‌లైన్ 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతి ఒక్కరినీ కోరారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి చెప్పుకొచ్చారు. గత ఏడాది తెలంగాణలో 7 కొత్త ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని తెలిపారు. ఒకప్పుడు ఇంట్లో చొరబడి మాత్రమే దోపిడీలు చేసేవారని, నేడు దొంగలు ఎక్కడో ఉండి మన సొమ్మును దొంగిలిస్తున్నారని అన్నారు. నేరాల శైలి మారుతోందని, మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని వివరించారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను సీఎం అభినందించారు.

# కేసీఆర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్వీట్ల పంపిణి



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసిన ఘటనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ప్రభుత్వం సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. అత్యున్నత పదవిలో ఉండి సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకింత అభద్రతాభావం అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా నిలదీశారు. వార్డు మెంబర్ కూడా కాని రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డికి కలెక్టర్ సలాం కొట్టొచ్చు పోలీసులు ఎస్కార్ట్ ఇవ్వొచ్చు ఆయన కళ్యాణలక్ష్మి చెక్కులు పంచొచ్చు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయొచ్చని ఆయనకు పాఠశాల విద్యార్థులను నడిఎండలో నిలబెట్టి పూలుచల్లి స్వాగతం పలకొచ్చని వారితో ఆయనకు అధికార యంత్రాంగం దగ్గరుండి సెల్యూట్ కొట్టించవచ్చని ఏ అర్హత లేకున్నా అధికారిక వేదికపై కలెక్టర్ ను వెనక్కు నెట్టి వేదికను పంచుకోవచ్చంటూ ఆయా సంఘటనలను కేటీఆర్ ప్రస్తావించారు. మంత్రి పొంగులేటి పుట్టినరోజున విద్యార్థులను ఎండలో నిలబెట్టి శుభాకాంక్షలు తెలియజేయవచ్చని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణికి ఎస్కార్ట్ సదు-పాయం కల్పించవచ్చని గుర్తు చేశారు. కానీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, 14 ఏండ్లు అహింసాయుత పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, అస్థిత్వాన్ని చాటిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజున విద్యార్థులకు మిఠాయిలు పంచితే తప్పా? అని కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు చేస్తే సరూర్ నగర్ పాఠశాల హెడ్ మాస్టర్ ను సస్పెండ్ చేస్తారా? అని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ పుట్టిన రోజున హైదరాబాద్ ఫ్లెక్సీలు కడితే చించేస్తారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఐఏఎస్, ఐపీఎస్ లంటే గౌరవం లేదు సహచర మంత్రుల మీద నమ్మకం లేదు అత్యున్నత పదవిలో ఉండి ఇంత అభద్రతా భావమా మీకు సిగ్గు సిగ్గు రేవంత్ రెడ్డి అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# రంజాన్ నేపథ్యంలో ముస్లిం ఉద్యోగులకు ప్రత్యేక రాయితీ

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగులు, టీచర్లు, కాంట్రాక్ట్ వర్కర్లు సహా అన్ని విభాగాల్లో పనిచేస్తున్న ముస్లిం సిబ్బందికి ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఈ నిర్ణయంతో ముస్లిం ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకే విధుల నుంచి విముక్తి పొంది, రంజాన్ ప్రార్థనల్లో పాల్గొనే అవకాశాన్ని పొందుతారు. ఏటా ముస్లిం ఉద్యోగుల మతపరమైన ఆచారాలను గౌరవిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ఈ విధంగా పని సమయాల్లో సడలింపునిచ్చే సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ముస్లిం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రంజాన్ వేడుకల నిర్వహణ, ప్రత్యేక రేషన్ సరఫరా, మసీదుల వద్ద వసతులు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అనేక చర్యలను చేపడుతోంది. మతపరమైన విధులు నిర్విఘ్నంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచనలు అందించింది. ఈ నిర్ణయంతో ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వ విధుల నుంచి అదనపు మద్దతు లభించనుంది. గతంలో కూడా ప్రభుత్వం ఇలాంటి చర్యలు తీసుకుని మతపరమైన సంస్కృతిని గౌరవించే విధానాన్ని కొనసాగించింది. ఇకపై కూడా మతపరమైన పండుగల సందర్భాల్లో ప్రభుత్వ సానుకూల నిర్ణయాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు.

# తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో హైఅలర్ట్

మొదటి పేజీ తరువాయి

విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఎన్‌కౌంటర్‌లకు నిరసనగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుక్మ, దంతెవాడ జిల్లాల బంద్‌కు మావోయిస్టులు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. బంద్ నేపథ్యంలో చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి మీదుగా తెలంగాణకు రాత్రిపూట వెళ్లే వాహనాలను కూనవరం మండలం భీమవరం మీదుగా దారి మళ్లించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన అల్లిగూడెంకు ప్రతిరోజూ మండలంలోని వెళ్లే పాసింజర్ షటిల్ బస్సు సర్వీసును రద్దుచేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, సర్కిల్ పరిధి లోని రాజకీయ నాయకులకు నోటీసులు జారీచేసి, అప్రమత్తం చేసినట్టు పోలీసులు తెలిపారు. కాగా, ఇటీవల వరుసగా ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పదుల సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందారు.

# మహాశివరాత్రికి భక్తులకు టిజీఆర్టిసీ ప్రత్యేక బస్సులు



మొదటి పేజీ తరువాయి

మహా శివరాత్రి సందర్భంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాట్లపై అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులు అధికంగా వెళ్ళే వేములవాడ, శ్రీశైలం, ఏడుపాయల, కీసర, పాలకుర్తి దేవాలయాలకు వెళ్ళే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలిచ్చారు. గత సంవత్సరం కంటే భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు నడిపేలా ప్రణాళికలు రూపొందించాలని సూచనలు చేశారు. బస్‌స్టాండ్‌ల వద్ద అధిక రద్దీ ఉన్నప్పుడు ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఆర్టీసీ ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఈడి మునిశేఖర్, సీటీఎం శ్రీధర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# మమతా బెనర్జీ వివాదాస్పద వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

సంగమం 'మహాకుంభ మేళా'ను మహా కుంభ్ కాదు మృత్యుకుంభ్ అని వ్యాఖ్యానించారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. మంగళవారం అసెంబ్లీలో మమతా బెనర్జీ కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటపై స్పందించారు. 'కుంభమేళాకు వెళ్లి భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు. యూపీ సర్కార్ వీఐపీల కోసమే ఏర్పాట్లు చేసింది. సామాన్యుల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు.నేను మహా కుంభమేళాను గంగామాతకు గౌరవ సూచికంగా భావిస్తున్నాను. కానీ పేదలకు కనీస సదుపాయాలు లేవు. వీఐపీల కోసం మాత్రమే ఏర్పాట్లు చేశారు. తొక్కిసలాటలో మరణించిన బాధిత కుటుంబాలకు ఇప్పటి వరకు ఎలాంటి ఎక్స్‌గ్రేషియా అందలేదు. పోస్ట్‌మార్టం చేయకుండా మృతదేహాల్ని వారి కుటుంబాలకు అప్పగించారు. పోస్టుమార్టం చేసి, డెత్ సర్టిఫికెట్ జారీ చేస్తేనే కదా ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా అందేది. బాధిత కుటుంబాలు ఇప్పుడు ఎక్స్ గ్రేషియా ఎలా పొందుతారు అని ప్రశ్నించారు. కాగా, ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13 ప్రారంభమైన మహాకుంభ మేళా 45 రోజులపాటు అంటే ఫిబ్రవరి 26వరకు కొనసాగనుంది.

# గందరగోళం.. కాకిలెక్కలతో కాలం వెల్లదీస్తున్న ప్రభుత్వం

**రైతుల గోడు పట్టని రేవంత్ సర్కార్**

**సాగుకు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయి**

**రైతుల సమస్యలు పరిష్కరించుటలో ప్రభుత్వం విఫలం**

**తక్షణమే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగంలో తేవాలి**

**ప్రభుత్వానికి జల విధానం లేదా ?**

**మహిళలకు ఏమీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం**

**రాష్ట్ర ప్రభుత్వం పై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం**



సూర్యాపేట, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వక రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల గోడు పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు ఎండి రైతులు ఆందోళన చెందుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇంకా మాటలు చెబుతూ మభ్యపెడుతోందని ధ్వజమెత్తారు. తెలంగాణకు నీళ్లు మలపాలన్న సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని, రాజకీయ కక్షతో మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం నాడు పెద్దగట్టు లింగమంతుల స్వామివారి జాతరలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని చౌడమ్మ తల్లికి బోనం సమర్పించారు. లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న అనంతరం సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో కేసీఆర్ గోదావరి జలాలను పారించారని, కృష్ణా పరివాహక ప్రాంతంలోనూ గోదావరి నుంచి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా లక్షా 22 వేల ఎకరాలకు నీళు అందించారని వివరించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదో చెప్పాలని మంత్రి ఉత్తమ్ కు సవాలు విసిరారు. రాజకీయ కక్షతోనే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారని చెప్పారు. మరో 40 రోజుల పాటు నీళ్లు ఇస్తేనే పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నీళు ఇవ్వడం లేదని ఎండగట్టారు. పోయిన ఏడు నీళ్లు ఇవ్వక సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 4 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని, నీళు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్లనే అప్పుడు పంటలు ఎండిపోయాయని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయంటే ఆ పాపం, ఉసురు మంత్రి ఉత్తమ్ కు తగులుతుందని స్పష్టం చేశారు. జిల్లా మంత్రియే కాకుండా సాగునీటి శాఖ మంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వని మంత్రి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజంతా కేసీఆర్ ను తిట్టుకుంటూ తిరిగితే కాంగ్రెస్ నాయకులకు ఒరిగేదేమీ లేదని, ప్రజల కోసం పని చేయాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదు. మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదు. ఏం చేశారో చెప్పడానికి ప్రభుత్వ పెద్దలు చర్చకు రావాలి" అని సవాలు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశామని, మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేదని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదని అన్నారు. రైతులను కూడా మోసం చేస్తూ రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందుతున్నారని విరుచుకుపడ్డారు. ఆరు గ్యారెంటీల అమలులో రేవంత్ సర్కార్ విఫలం అయ్యిందని అన్నారు.

**చౌడమ్మ తల్లికి బోనం సమర్పించిన ఎమ్మెల్సీ కవిత**

పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌడమ్మ తల్లికి కవిత బోనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. బోనం ఎత్తుకుని ఆలయం వద్దకు చేరుకున్న కవితకు పూజారులు ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు లింగమంతుల జాతర శుభాకాంక్షలు తెలిపారు. చౌడమ్మ తల్లికి బోనం చెల్లిండం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. సమ్మక్క సారక్క జాతర తరువాత రెండో అతి పెద్దదైన లింగమంతుల జాతర తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తుంది అని తెలిపారు. కేసీఆర్ హయాంలో జాతరకు రూ.14 కోట్ల నిధులు కేటాయించి ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. ఈ ప్రభుత్వం కూడా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాం అని కవిత పేర్కొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నారాయణలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం**

**స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం**

**నారాయణ విద్యా సంస్థల డీజీఎం వెంకటరమణ రెడ్డి**




మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): మిర్యాలగూడ లోని నారాయణ పాఠశాలలో మంగళవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రజా ప్రతినిధులు, అధికారులు వ్యవహరించారు. మరికొందరు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు,ప్రజా ప్రతినిధులు,కలెక్టర్, డీఈవో, ఎంఈవోలుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నారాయణ విద్యా సంస్థల డీజీఎం దొంతిరెడ్డి వెంకటరమణా రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని,దేశాభివృద్ధికి దోహదపడేందుకు నిజాయితీ, ఆరోగ్యం, సృజనాత్మకత మరియు గౌరవం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని వారు విద్యార్థులను కోరారు. నాణ్యమైన విద్య, సాంకేతిక శిక్షణ మరియు సహ-పాఠ్య కార్యకలాపాల ద్వారా విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోహిత, ఏఓ సైదిరెడ్డి, ఏడి వెంకన్న, వైస్ ప్రిన్సిపాల్స్ అనూష, శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతరలో పారిశుద్ధ్య నిర్వహణ భేష్

**జిల్లా కలెక్టర్ దిశానిర్దేశ్యంతో పనులు మరింత వేగవంతం**



సూర్యాపేట, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): పెద్దగట్టు జాతర ఫిబ్రవరి 16 నుండి ప్రారంభమై 20 వరకు సాగే జాతరలో వచ్చే భక్తులు, ప్రజలకు పురపాలిక ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పనులు ఎప్పటికప్పుడు భేష్ అనిపిస్తున్నాయి. భక్తులు మొక్కులు తీర్చానున్నడంతో జెట్టింగ్ మిషన్ ద్వారా రక్తపు మరకలు కనిపించకుండా శుభ్రం చేయడం జరిగింది. అదేవిధంగా పలు ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు అధికంగా త్రాగునీటిని వినియోగించుకొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిదంగా జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పారిశుధ్య కార్మికులను నిర్దేశించిన ప్రాంతాలలో ఉంచి ఎప్పడికప్పుడు పాటిశుధ్య పనులు చేపడుతున్నారు. జిల్లా కలెక్టర్ దిశనిర్దేశ్యంతో దురాజ్ పల్లి జంక్షన్ నుండి గుడి చుట్టూ 8 జోన్లు ఏర్పాటు చేయడంతో పనులు మరింత వేగవంతంగా సాగుతున్నాయి. జాతరలో జోన్లల వారీగా కేటాయించి పారిశుధ్య పనులు చేయుటకు మూడు షిఫ్టుల వారీగాసిబ్బందికి డ్యూటీ లు కేటాయించారు. షిఫ్ట్ ఒక్కంటికి 130 మంది పారిశుధ్య కార్మికులను, 48 బాక్స్ మొబైల్ టాయిలెట్స్ క్లినింగ్ కు షిఫ్ట్ కు 16 మంది స్కా వెంజర్లు, 7 పర్మినెంట్ టాయిలెట్లు క్లినింగ్ కు 14 మంది స్కావెంజర్లు నియమించారు. వీరితో పనులు చేయించుటకు గాను 12 మంది జవాన్లు, 24 మంది సూపర్ వైజర్లు.24 మంది జోనల్ ఆఫీసర్లు ముగ్గురు శానిటరీ ఇన్స్పెక్టర్లు, మరుగుదొడ్ల క్లినింగ్ పనులు పర్యవేక్షణ చేయుటకు ముగ్గురుని నియమించారు. జాతరలో చెత్త డంపింగ్ చేయుటకు గాను షిఫ్టుకు 4 ట్రాక్టర్లను ఏర్పాటు చేసి భక్తులు, ప్రజల మన్ననలు పొందుతున్నారు.

## కొమురమ్మ భౌతికాయానికి నివాళి అర్పించిన పోరిక గోవింద్ నాయక్



వెంకటాపూర్, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పట్వారీ పల్లి గ్రామంలోని భారాస పార్టీకి చెందిన కార్యకర్త తల్లి కొమురమ్మ మరణించగ ఆమె నివాసంలో భౌతికాయాన్ని పూల మాల వేసి నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనో ధైర్యం ప్రసాదించాలని కోరుకుంటూ సంతాపం తెలియజేసారు. కొమురమ్మ పార్ధీవ దేహానికీ నివాళి అర్పించిన వారిలో పోరిక గోవింద్ నాయక్ తో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు గుండార రమేష్,కొండం సంపత్ రెడ్డి, అజ్మీరా సామెల్,దేవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ప్రమాద భీమాతో భరోసా: కలెక్టర్ కోయ శ్రీహర్ష



**టీఎస్ జేయు ఆధ్వర్యంలో**

**జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా అందజేత**

**టీఎస్జేయూ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

పెద్దపల్లి జిల్లా, 18 ఫిబ్రవరి (తీన్మార్ న్యూస్): జర్నలిస్టులందరికీ వ్యక్తిగత ప్రమాద భీమా తప్పనిసరి అని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.
టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవునూరి సంపత్ లతో పాటు జిల్లా నూతన కమిటీ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా నూతనంగా ఎన్నికైన టీ ఎస్ జే యూ జిల్లా కమిటీని కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు అభినందించారు.

**ఎన్నికైన టీ ఎస్ జె యూ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ**

అధ్యక్ష కార్యదర్శులుగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కారెంగుల సురేష్ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీ ఎస్ జే యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లు రావుల నరేష్, ఆవునూరి సంపత్ లు ప్రకటించారు. అధ్యక్షులుగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శిగా కారెంగుల సురేష్, కోశాధికారిగా ఇజ్జగిరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కొయ్యల రాజమల్లు, పరకాల లక్ష్మీనారాయణ గౌడ్, సహాయ కార్యదర్శులుగా తోట సతీష్, దాసరి వెంకట్, కన్నూరి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కండె రవీందర్, కలువల రవికుమార్, ఈసీ మెంబర్లుగా తాంబూరి తిరుమలేష్ కె రాజేందర్, సంకే రాజు, కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

## బీసీ కులగణన రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాల్సిందే

**బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు డిమాండ్**



దేవరకద్ర ప్రతినిధి,ఫిబ్రవరి18(తీన్మార్ న్యూస్) : బీసీ కుల గణన రీ సర్వే పకడ్బందీగా నిర్వించాలని, గతంలో మాదిరిగా అసంపూర్తిగా చేసి తప్పుడు బీసీ లెక్కలు చూపెడితే ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేస్తామని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో బీసీ కుల గణన నివేదికపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ 1931మరియు 2025 కు ఎంతో ప్రాముఖ్యత సంవత్సరం అని గతంలో 1931 బ్రిటిష్ ప్రభుత్వం జరిపిన కులగల చివరిదిగాక ఇప్పుడు మళ్ళీ 2025 లో చేసిన కుల గణన చరిత్రలో నిలిచి పోయే సంవత్సరమన్నారు. ఈ సమగ్ర కులగణన బీసీలను తక్కువ చేసి చూపించడం అగ్రవర్ణాలను ఎక్కువ చేసి చూపించడంలో ఆంతర్యం ఏమిటో బీసీ సమాజానికి సమాధానం చెప్పాలన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాను కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకమని,ఇది ఎంతో కాలం నిలవదని రేపు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదేవిధంగా బీసీలకు వ్యతిరేకంగా ముందుకు వెళితే ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం ఖాయమని సూర్యారావు అన్నారు. బీహార్ రాష్ట్రంలో కులగణన చేస్తే 26 సార్లు అక్కడ ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తే మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రోజు కూడా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాపాన పోలేదంటేనే ఆయన బీసీలపై ఎంత వ్యతిరేకంగా ఉన్నాడో అర్థమవుతుందన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ రేపు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మనఓటు మనకే వేసుకుందాం అని నిదానంతో ముందుకెళ్లి అత్యధికంగా స్థానిక సంస్థల్లో బీసీ లు గెలవాలని జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పోటీలో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు బాబు గౌడ్,బీసీ సమాజ్ నల్గొండ ఉమ్మడి జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్,వనపర్తి ఐక్యవేదిక కన్వీనర్ సతీష్ యాదవ్,బీసీ సమాజ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు,బీసీ సమాజ్ రైతు విభాగం రాష్ట్ర కన్వీనర్ పాండురంగ యాదవ్,పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్,కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న,నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, మాజీ సర్పంచులు వెంకటనారాయణ,శ్రీనివాస్ గౌడ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సత్యనారాయణ సాగర్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ దుర్గేష్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి విభాగం నాయకుడు తాయప్ప తో పాటు పాలమూరు పట్టణ రజక సంఘ,నాయి బ్రాహ్మణ సంఘ నాయకులతో పాటు జడ్చర్ల,దేవరకద్ర,మక్తల్, కొడంగల్,వనపర్తి,నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన బీసీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు కల్లూరు యువకుడు



సూర్యాపేట, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన సంకబుడ్డి అనిల్ యాదవ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల ఆదిలాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జిల్లా ప్రథమ స్థానం సాధించడంలో అనిల్ యాదవ్ ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్ర స్థాయి పోటీల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 25 మంది కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేసి వారికి ప్రాక్టీస్ మ్యాచ్ లు నిర్వహించగా అనిల్ కుమార్ తన ఆల్ రౌండర్ ప్రదర్శనతో తెలంగాణ పురుషుల సీనియర్ కబడ్డీ జట్టుకు ఎంపిక అయ్యాడు. ఈనెల 20 నుండి 23 వరకు ఒడిస్సా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. అనిల్ యాదవ్ నిరుపేద కుటుంబానికి చెందిన సంకబుడ్డి గోపి పద్మల కుమారుడు. గోపి ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తున్నాడు.నిత్యం తల్లిదండ్రులు మెతుకుకై చేసిన పోరు అతడిని జాతీయ స్థాయిలో రాణించడానికి అవకాశం ఏర్పడింది. కబడ్డీ కూత అంటే కల్లూరు అనే గుర్తింపు ను సంకబుడ్డి అనిల్ యాదవ్ జాతీయ స్థాయిలో నిలిపాడు. కబడ్డీ ఆటలో నిత్యం తండ్లాడుతూ కల్లూరు కు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తోటి క్రీడాకారులు అనిల్ యాదవ్ ఎంపిక పట్ల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులు, మట్టి తరలింపు, తదితర విషయాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ చెరువు పూడికతీత పనులలో భాగంగా తీసిన మట్టిని ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా తరలింపు జరగాలన్నారు. మట్టి తరలింపునకు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంతర్గత రోడ్డు (అప్రోచ్ రోడ్డు)ను నిర్మించాలని సూచించారు. మట్టి తరలింపు సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పనులు జరుగుతున్న చోట్ల రాత్రి వేళలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలించే వాహనాల నమోదు కోసం జంక్షన్, చెక్ పోస్ట్ ను ఏర్పాటుచేసి రెవెన్యూ, పోలీస్, సాగునీటి పారుదల, మున్సిపల్ శాఖల సిబ్బందితో 24 గంటల పాటు పర్యవేక్షణ, తనిఖీ ఉండేటట్టు చూసుకోవాలన్నారు. పూడికతీత మట్టి కావాలనుకునేవారు క్యూబిక్ మీటర్ కు రూ. 72 చెల్లించి తీసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, మున్సిపల్, కుడా, సాగునీటిపారుదల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా సమగ్ర కార్యచరణ

## అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ సీఎస్ శాంతి కుమారి ఆదేశాలు





ములుగు జిల్లా, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా సమగ్ర కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మంగళవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం, హైదరాబాద్ నుండి వేసవిలో త్రాగునీరు, విద్యుత్ సమస్యలు రాకుండా చేపట్టాల్సిన చర్యలు, యాసంగిలో సాగునీరు, రైతు భరోసా, సంక్షేమ వసతి గృహాలు తనిఖీ ప్రజాపాలన కుటుంబ సర్వే దరకాస్తులు ఆన్లైన్ తదితర అంశాలపై ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులతో కలిపి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలంలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది రాకుండా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పైపులైన్స్ లీకేజీ లు లేకుండా అరికట్టాలని అన్నారు. ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. మంచినీటి కొరత వచ్చిన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు. యాసంగి పంటలకు సాగునీటి సమస్య రాకుండా ప్రాజెక్టులు, చెరువులల్లో నీటి లభ్యతను పరిశీలించాలని తెలిపారు. నిరంతరం తనికీలు నిర్వహిస్తూ అక్రమ నీటి వాడకాన్ని, నీటి వృధాను అరికట్టాలని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని సొసైటీల్లో యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. క్రమం తప్పక వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మంచినీటి కొరత వచ్చిన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని, స్థానిక వనరులను గుర్తించాలని తెలిపారు. లీకేజీ లు అరికట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఈ ఈ పి ఆర్, డి సి ఎస్ ఓ, డి ఏ ఓ, డి ఈ ఎలక్ట్రిసిటీ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ అధునాతన భవనం ఆకట్టుకునేలా ఉంది

## విశ్రాంత ఉద్యోగులుగా తమ వంతు సహకారం అందిస్తాం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): గ్రంథాలయం కోసం ఏర్పాటు చేసిన నూతన భవనం కార్పొరేట్ స్థాయిలో ఆకట్టుకునేలా ఉందని విద్యానగర్ కాలనీ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు, కార్యదర్శి సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం నూతన గ్రంథాలయ భవనాన్ని సందర్శించిన వారు అందుబాటులోనికి తెచ్చిన సదుపాయాలు సౌకర్యాలపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వపరంగా కార్పొరేట్ స్థాయిలో చక్కటి వాతావరణం ఆహ్లాదకరమైన పరిస్థితుల నడుమ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ నూతన భవనం లోని ఏర్పాట్లను చూస్తుంటే ఇది నిజంగా ప్రభుత్వ కార్యాలయమైన అనే అనుమానాలు వ్యక్తం కాక మానవని చెప్పారు. ఇక్కడున్న సదుపాయాలను చూస్తుంటే వేరే రేంజ్ లో ఉన్నాయని, విద్యార్థులు కూర్చుని చదువుకునేందుకు అన్ని రకాల పుస్తకాలను అందుబాటులోకి తేవడం గమనార్హం అని చెప్పారు. గ్రంథ పాలకురాలుగా పనిచేస్తున్న మణి మృదుల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి అనునిత్యం అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ మధ్యకాలంలో గ్రంథాలయం పై ఆధారపడి చదివిన అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం వెనుక గ్రంథ పాలకురాలి కృషి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని తెలిపారు. గతంలో మాదిరిగానే నూతన గ్రంథాలయానికి కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి విశ్రాంత ఉద్యోగుల తరపున సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి కేశవరావు, రాములు, శివరామకృష్ణ, గురుమూర్తి, సాంబయ్య, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీర బ్రహ్మచారి, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని , విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు, రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ ప్రణాళిక ప్రకారం అన్ని చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులకు సూచించారు,
ఈ వీడియో కాన్ఫరెన్స్లో జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎలక్ట్రిసిటీ ఎస్సిఈ నరేష్ కుమార్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఈవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, నీటి పారుదల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి



## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన జడ్పీ సీఈవో నాగలక్ష్మి మరియు జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నలిని, జిల్లా విద్యుత్ శాఖ అధికారి జి. మహేందర్, నీటి పారుదల శాఖ ఈ ఈ రాంప్రసాద్, పౌర సరఫరాల శాఖల అధికారులు త్రినాధ్ బాబు, రుక్మిణి, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లోనే కాదు రాజకీయాల్లోనూ ఉండాలి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





హైదరాబాద్, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): గెలుపు ఓటములకి అతీతమైన స్ఫూర్తి కేవలం క్రీడల్లోనే కాదు రాజకీయాల్లోనూ ఉండాలి. భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ కామెంట్స్ చేస్తూ.. భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు, మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతీఏటా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కెసిఆర్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌తో పాటు వాలీబాల్, కోకో క్రీడల పోటీలను కూడా నిర్వహిస్తున్నారు. క్రీడాకారుల కోసం పోటీలు నిర్వహిస్తున్న దాస్యం వినయ్ భాస్కర్‌కు అభినందనలు, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం దాస్యం వినయ్ భాస్కర్ పనిచేస్తున్నారు. అధికారంలేకున్నా ప్రజల కోసం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటున్నారు. రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం, ముఖ్యంగా యువకుల పట్టుదలతో కేసీఆర్ గారు మరోసారి అధికారంలోకి రావడం ఖాయం, రానున్న రోజుల్లో తెలంగాణలో బీఆర్ఎస్‌దే విజయం - కేసీఆర్ ఏ మన ముఖ్యమంత్రి, కేసీఆర్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌తో పాటు ఇతర పోటీల్లో విజయం సాధించిన విజేతలకు అభినందనలు, కాగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ కప్ 2025 విన్నర్‌గా 54వ డివిజన్ నిలువగా, రన్నరప్‌గా 49వ డివిజన్ నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ కాకతీయ క్రికెట్ అకాడమీ ఫౌండర్ ఫారుక్ మరియు సభ్యులు మాజిద్, అస్లాం, షాకీర్, వీరు, సిరాజ్, రాజేష్ కుమార్, మాజిద్ డెక్కరాంబాబు, ఫర్దిన్ , వరంగల్ పశ్చిమ నాయకులు పులి రజనీకాంత్,జోరిక రమేష్ రామ్మూర్తి, బుద్ధ వెంకన్న, పెద్దిరాజు, ప్రణయ్, యాదగిరి, రఘు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 8న జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం

## చెల్పూర్ చౌరస్తాలో జరిగిన అవగాహన కార్యక్రమం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో మార్చి 08న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కరించబడతాయని డిప్యూటీ మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కంప అక్షయ, జి. ప్రియాంక తెలిపారు. చెల్పూర్ చౌరస్తాలో మంగళవారం ప్రజలకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొబైల్ వ్యాన్లో చౌరస్తాకు చేరుకున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ బృందం చిరు వ్యాపారులకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఆర్థికంగా వెనకబడిన మరియు నిమ్న కులాల వారికీ, మహిళలకు, వయో వృద్దులకు ఉచిత న్యాయ సహాయం అందించడమే జిల్లా న్యాయసేవాధికార సంస్థ యొక్క లక్షమని వారు తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వసతి గృహ సంక్షేమ గృహాలు, అంగన్ వాడి కేంద్రాలలో నిరంతర పరిశీలన చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహ సంక్షేమ గృహాలు, అంగన్ వాడి కేంద్రాలలో అల్పాహారం, భోజన సౌకర్యాలు అమలును మరింత మెరుగు పరచేందుకుమండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మండల ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం మండల ప్రత్యేక అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అంగన్ వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, సంక్షేమ వసతి గృహాల్లో అల్పాహారం, భోజన సౌకర్యాలు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయు అంశాలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుండి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించారు. ఇదొక నిరంతర ప్రక్రియగా జరగాలని సూచించారు. ఆహార పదార్థాల శుభ్రత, పోషక విలువలు, వంటగదుల నిర్వహణ, భోజన పరిమాణం, మెనూ అమలు తదితర అంశాలను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ చర్యల ద్వారా విద్యార్థులకు అధిక పోషక విలువలున్న ఉత్తమమైన భోజనం అందించాలనే ఉద్దేశ్యమని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులను పాఠశాలలు మరియు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, అందుతున్న సౌకర్యాలను సమీక్షించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందుతున్న మెను, సౌకర్యాల తనిఖీ చేయాలని, తగినన్ని వసతులు కల్పించబడుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే టీచింగ్ సిబ్బంది సమయ పాలనను క్షుణ్ణంగా పరిశీలించి, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకాలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ భవన్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ మరియు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత కలెక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. కేవలం పదవ తరగతి మాత్రమే ప్రామాణికంగా తీసుకోరాదని, పదవ తరగతి అనేది ఒక మెట్టు మాత్రమే పదవ తరగతి తర్వాత అనేక కోర్సులు చేయాలని అన్నారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే లక్ష్యాలను సాధించుకోవచ్చని అన్నారు. తాను కూడా విద్యార్థి దశలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని, పదవ తరగతి చదువుకునేటప్పుడు ఒక మంచి ఇంజనీర్ అవుదామని అనుకున్నాను, తర్వాత నా లక్ష్యాలను మార్చుకొని పట్టుదలతో చదివి ఐఏఎస్ సాధించానని తన అనుభవాన్ని విద్యార్థులతో కలెక్టర్ పంచుకున్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు మరియు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ హావర్స్, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను నియమించి నిపుణులతో ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజులే సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు టీవీ, ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులు పై ప్రత్యేక దృష్టి సాధించాలని, హాస్టల్లో విద్యార్థులను హాస్టల్ వార్డెన్లు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ అందించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ లు సైదులు, నాగరాజు శేఖర్, నాగరాజు, విజయ భాస్కర్, శ్యాం చందర్ రావు లు విద్యార్థులకు శిక్షణ తరగతుల్లో వివిధ సబ్జెక్టుల్లో మెలకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని అనసూర్య, ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు హనుమంతరావు, సునీత, హెచ్ డబ్ల్యు ఓ లు గజ్వేల్ శ్రీనివాస్, పద్మావతి, శశిరేఖ, కౌసల్య,రామ నరసయ్య, స్వప్న, కార్యాలయ సిబ్బంది నరసింహారావు, పార్వతి శశికళ, హేమంత్ మరియు సాయి తదితరులు పాల్గొన్నారు.

# పగడ్భందీగా కొత్త రెవెన్యూ చట్టం




హైదరాబాద్, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): పగడ్భందీగా కొత్త రెవెన్యూ చట్టం భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. హైదరాబాద్ లోని ఎంసీహెచ్ఆర్డీలో రెవెన్యూశాఖ అధికారులతో సమీక్ష జరిపిన పొంగులేటి. గత సర్కార్ హయాంలోని రెవెన్యూ చట్టంలో అన్నీ లోపాలు,లొసుగులే ఉన్నాయన్నారు. చట్టం తీసుకొచ్చి మూడేళ్లైనా విధివిధానాలు రూపొందించలేదన్నారు.

మేధావులు,నిపుణులతో చర్చించి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిని తీసుకొచ్చిందని చెప్పారు పొంగులేటి. భూ భారతి చట్టం తరతరాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందన్నారు. వీలైనంత త్వరగా విధివిధానాల రూపొందించి భూ భారతి రెవెన్యూ చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం పెను మార్పులు తీసుకొస్తుందన్నారు పొంగులేటి. 2024 డిసెంబర్ 20 తెలంగాణ భూ భారతి (భూహక్కుల చట్టం)-2024 బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. 2025జనవరి 9న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు.

# కొత్త రేషర్ కార్డులపై స్పీడ్ పెంచింది తెలంగాణ

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): కొత్త రేషర్ కార్డులపై స్పీడ్ పెంచింది తెలంగాణ ప్రభుత్వం. ముందుగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డ్స్ ఇవ్వాలని డిసైడ్ అయిన ప్రభుత్వం. కొత్త రేషన్ కార్డులు ఎలా ఉండాలి. డిజైన్లు, రేషన్ కార్డులపై ఫ్యామిలీ ఫోటోలు ఉండాలా?వద్దా అనే వాటిపై సీఎం రేవంత్ రెడ్డితో అధికారులు చర్చిస్తున్నారు. ఈ క్రమంలో కొత్త రేషన్ కార్డులను ఏటీఎం కార్డ్ సైజ్ లో స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఇప్పటికే పలు రేషన్ కార్డ్ డిజైన్లను సీఎంకు చూపించారు అధికారులు. అయితే ముందుగా లక్ష కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి కోసం షార్ట్ టెండర్లు పిలిచేందుకు సిద్ధమైంది. ప్రజాపాలన, గ్రామసభలు, మీసేవ, కులగణనలో అప్లై చేసుకున్న అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది.

**ముందుగా కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు.**

ఎమెల్సీ కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని సీఎం ఆదేశించిన సంగతి తెలిసిందే ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ అమల్లో లేదు. సీఎం ఆదేశాలతో ఈ మూడు జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ కానుంది.త్వరగా కొత్త రేషన్ కార్డులు ఇచ్చి ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేస్తామని చెప్పింది ప్రభుత్వం.

# తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటు చేసిన కమిషన్ కాలపరిమితి పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం చేసేందుకు హైకోర్ట్ రిటైర్డ్ జడ్జి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. గత నవంబర్ 11న బాధ్యతలు చేపట్టిన జస్టిస్ షమీమ్ ఎస్సీ వర్గీకరణపై కూలంకషంగా అధ్యయనం చేసి 60 రోజుల్లో నివేదిక అందించాలి. జనవరి 10తో ఆ గడువు ముగియగా మరో పది రోజులు పెంచింది సర్కార్. అయితే ఇటీవలే కమిషన్ తన అధ్యయన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ఎస్సీ వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ సహ మరికొందరు నేతలు పలు అభ్యంతరాలు లేవనెత్తారు. అదే విధంగా ఎస్సీ వర్గీకరణ చట్టం అయ్యే వరకు మరిన్ని మార్పులు చేర్పులు చేయాల్సి వస్తే, వాటిపై కమిషన్ తన అభిప్రాయాన్ని వెల్లడించాల్సిన అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కమిషన్ కాలపరిమితిని మరోసారి పెంచింది. మార్చి 10 వరకు పెంచుతూ తెలంగాణ సర్కార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రతి హాస్టల్‌లో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

## బాలికల పాఠశాలలో హాస్టల్ నిద్ర చేసిన కలెక్టర్



హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): ప్రతి హాస్టల్ లో నిబంధనలో మేరకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని డాక్టర్ పివి రంగారావు తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల కళాశాలను హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కళాశాలలోని విద్యార్థినుల తరగతి గదులు, డార్మెట్రీ, వంట గదులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినులకు వండిన భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాలలో ఎంత మంది విద్యార్థినులు ఉన్నారని ప్రిన్సిపల్ అఫ్రిన్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులను విజ్ఞాన యాత్రలకు తీసుకెళుతున్నారా అని అడిగారు. పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పాఠశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పీఎం శ్రీ పథకం కింద విద్యార్థినులకు, పాఠశాలలో సమకూరిన సదుపాయాల వివరాలను, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని గ్రంథాలయాన్ని పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల కళాశాలలో 550 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. గురుకుల పాఠశాల కళాశాలలోని వసతులను పరిశీలించినట్లు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల కళాశాలలో రూ. 24 లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించినట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పది రోజులలో పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. హాస్టల్ లో మెష్ డోర్ల ఏర్పాటుకు ఆర్డర్ ఇవ్వగా త్వరలోనే వాటిని అమర్చనున్నట్లు చెప్పారు. కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ మరమ్మతు పనులు పూర్తికానున్నాయని అన్నారు. కొత్తగా అమలులోకి వచ్చిన డైట్ ప్రకారం హాస్టల్ విద్యార్థినులకు అందించే భోజన పట్టికను పాఠశాలలో డిస్ప్లే చేయడం జరిగిందన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు తెలిపారు. రానున్న పదో తరగతి విద్యార్థినిలకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారా అని వివరాలను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ఉదయం హాస్టల్లోని పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకోనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 109 గురుకుల పాఠశాలలు ఉన్నాయని, వాటి పర్యవేక్షణకు జిల్లాస్థాయి అధికారులను నియమించినట్లు తెలిపారు. రెండు మూడు గురుకుల పాఠశాలలకు ఒక జిల్లా స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించినట్లు చెప్పారు. రెగ్యులర్ గా జిల్లా స్థాయి అధికారులు హాస్టల్స్ ను సందర్శించి భోజనం చేయడంతో పాటు అక్కడి పరిస్థితులను తమ దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల చివరి వారం జిల్లాస్థాయి కమిటీ సమావేశమవుతున్నట్లు చెప్పారు. అధికారులు హాస్టల్స్ ను సందర్శించి అక్కడి సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తుండగా వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఎంపికైందని, ఈ పథకం కింద మంజూరైన నిధులతో అదనపు అభివృద్ధి పనులను చేపట్టాలని ఆదేశించినట్లు చెప్పారు. పీఎం శ్రీ పథకం కింద విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. పీఎం శ్రీ పథకం జిల్లాలో ఎంపికైన 19 పాఠశాలలకు రూ. 2 కోట్ల 20 లక్షలు మంజూరయ్యాయని, ఇందులో రూ. 1 కోటి 50 లక్షలు పాఠశాలల్లో వివిధ వసతులు కల్పనకు నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. మిగతా అభివృద్ధి వసతుల కల్పనకు మిగతా నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు. ప్రతి నెల ఐదు వరకు హాస్టల్స్ ను సందర్శిస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ గా జడ్పీ ఇతర పాఠశాలలో కాకుండా ఐదు వరకు హాస్టల్స్ను సందర్శించి అక్కడి వసతులను తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడైతే ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమస్యలు ఉన్నాయో ఉన్న నిధులతో సమకూర్చుతున్నట్లు చెప్పారు. రెగ్యులర్ మెయింటెనెన్స్ తప్పనిసరిగా హాస్టల్స్ లో ఉండాలని నిర్దేశిస్తున్నట్లు తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందించే విధంగా, అదేవిధంగా శానిటేషన్, టాయిలెట్స్ నిర్వహణ బాగుండేలా చూసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అనంతరం హాస్టల్ ప్రిన్సిపల్, అధికారులతో సమావేశమై పాఠశాల కళాశాల గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ కు చెందిన విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అనంతరం హాస్టల్లో విద్యార్థినులు, డీఈఓ, మహిళా ఉపాధ్యాయిను లతో రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా డీఈవో వాసంతి, అడిషనల్ డిఆర్డివో శ్రీనివాసరావు, ఎంపీడీవో వీరేశం, ఎంఈవో సునీత రాణి, పంచాయతీరాజ్ ఏఈ వినయ్ రెడ్డి, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.



# 75 గురుకులు, వసతి గృహాల్లో వినూత్న పద్ధతి

## డార్మెటరీల్లో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు

## పాఠశాలలను సందర్శిస్తూ సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నాం



వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 18 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లాలోని 75 ప్రభుత్వ సంక్షేమ శాఖల గురుకులు, వసతి గృహాల్లో వినూత్నంగా విద్యార్థుల డార్మెటరీల్లో ఫిర్యాదుల పెట్టె అమార్చే పద్ధతిని తీసుకొచ్చి, చలికాలంలో వేడి నీరు అందించడం, తరుచూ గురుకులాలను, పాఠశాలలను సందర్శిస్తూ విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని. దీని ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య, మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారం, మౌలిక వసతులు కల్పించ బడుతున్నాయని, గురుకులాల సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులుహోర్వర్తిస్తున్నారని కలెక్టర్ డాక్టర్ సత్య శారద వివరించగా చీఫ్ సెక్రెటరీ కలెక్టర్ ను అభినందించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలు కలెక్టరేట్ విసి సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. పీక్ డిమాండ్ వచ్చినా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడా ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ అన్నారు. సబ్ స్టేషన్ ల వారీగా అదనపు విద్యుత్ పంపిణీకి తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగునీటి పథకం, ఇతర త్రాగునీటి పథకాలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి.ఎస్. అన్నారు. రైతు భరోసాపై మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలు చేయడం జరుగుతున్నదని, ప్రజాపాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమిగా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని సరిచేసే అవకాశం పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసాపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు. సాగునీటి సరఫరాపై సీఎస్ మాట్లాడుతూ, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగునీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగునీరు అందే జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని అందించి పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై సిఎస్ సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా పథకాలు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ సమీక్షిస్తూ, ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలన చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జిల్లాలలో కొత్త కార్డులను జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలోని అన్ని ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వ్యవసాయ రబీ సీజన్ లో 2 లక్షల 28 వేల ఎకరాలు సాగు చేయడం జరిగిందని, రైతు భరోసా క్రింద లక్ష 63 వేల మందికి గాను 91 వేల రైతులకు వాటి ఖాతాల్లో డబ్బుకు జమ చేయడం జరిగిందని, సి ఎస్ సూచనల మేరకు ఈ ఈ స్థాయి లో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ, పోలీసు విభాగాలను సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అక్రమం గా ఫీడర్ చేసే వారిని అడ్డుకుంటూ చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలోని జిల్లా అధికారులచే ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను తరచుగా తనిఖీ చేయడం ద్వారా ఆహార నాణ్యత, విద్య బోధన మెరుగైందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందించే బియ్యం, కూరగాయలు నాణ్యత రెగ్యులర్ గా మానిటర్ చేయడం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందుతుందని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## రిటర్నులు ఆలస్యమైతే నో రిఫండ్?.. ఐటీ శాఖ క్లారిటీ

నిర్దేశిత గడువులోగా రిటర్నులు దాఖలు చేయడం ఆలస్యమైతే రిఫండ్ రాదా? కొత్త ఆదాయపు పన్ను బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇదే చర్చ. కొత్త బిల్లులోని ఓ నిబంధనపై సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చ నడుస్తోంది. తాజాగా దీనిపై ఐటీ శాఖ స్పష్టతనిచ్చింది. వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపు దారులు జులై 31లోపు రిటర్నులు దాఖలు చేయాలి. ఏదైనా కారణంతో ఆలస్యమైనా జరిమానాతో డిసెంబర్ 31 వరకు రిటర్నులు దాఖలు చేసే వెసులుబాటు ఉంది. రిఫండ్లను పొందే విషయంలో ఎలాంటి అడ్డంకులూ లేవు. కొత్త ఆదాయపు పన్ను బిల్లులోని క్లాజ్ 263(1) ప్రకారం.. పన్ను చెల్లింపుదారుడు నిర్దేశిత గడువులోగా రిటర్నులు ఫైల్ చేస్తేనే రిఫండ్ కోరగలడని చెబుతోందని పన్ను నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టంలో ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేసినా రిఫండ్‌కు అర్హుడని గుర్తు చేస్తున్నారు. దీనివల్ల ఏదైనా కారణంతో నిర్ణీత సమయంలో పన్ను చెల్లించడంలో విఫలమయ్యే పన్ను చెల్లింపుదారులకు ఈ నిబంధన కష్టంగా మారుతుందని పేర్కొంటున్నారు. దీనిపై పలువురు పన్ను నిపుణులు ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తంచేసిన నేపథ్యంలో ఆదాయపు పన్ను శాఖ స్పష్టతనిచ్చింది. కొత్త ఆదాయపు పన్ను బిల్లులో రిఫండ్లకు సంబంధించి ఎలాంటి నిబంధనలూ మార్చలేదని పేర్కొంది. ఒకవేళ ఆలస్యంగా రిటర్నులు ఫైల్ చేసినా రిఫండ్‌కు అర్హులేనని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది. ఈ బిల్లు ఆమోదం పొందితే 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.



## భారత్‌లోకి టెస్లా..ఆనంద్ మహీంద్రా ఆసక్తికర వ్యాఖ్యలు

ఎన్నో ఆసక్తికర విషయాలు, ప్రేరణ కలిగించే వీడియోలను సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకుంటుంటారు ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా. తాజాగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టెస్లా భారత్‌లోకి ఎంట్రీపై సంకేతాలిచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. టెస్లా మార్కెట్‌లోకి వస్తే ఎదురయ్యే పోటీని ఎలా ఎదుర్కొంటారని మహీంద్రాను ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ 1991లో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన తర్వాత కూడా తమకు ఇలాంటి ప్రశ్నలే ఎదురయ్యాయని పేర్కొన్నారు. అప్పుడు మార్కెట్‌లోకి వచ్చిన దేశీయ, విదేశీ కంపెనీలైన టాటా, సుజుకీ వంటి ఎన్నో ఇతర కంపెనీలతో పోటీని తట్టుకొని నిలబడ్డామన్నారు. తమ ఉత్పత్తులపై ఉన్న నమ్మకమే దీనికి కారణమని..టెస్లా మార్కెట్‌లోకి వచ్చినా తమ సంస్థ ఇదే విధంగా ముందుకు వెళ్తుందని అన్నారు. దేశ ప్రజలు, వినియోగదారులు ఇస్తున్న ప్రోత్సాహంతో పోటీకి తగ్గట్టు తమను తాము మార్చుకుంటామన్నారు. 2018 సమయంలో ఎలాన్ మస్క్ సంస్థలు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఆయనకు మద్దతిస్తూ పెట్టిన పోస్ట్‌ను షేర్ చేసి..అప్పుడెలా ఆయనకు మద్దతు ఇచ్చానో ఇప్పుడు కూడా అలాగే ఉంటానని పేర్కొన్నారు. మహీంద్రా సమాధానంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. 'మహీంద్రా ఆటో మొబైల్స్‌కు మార్కెట్లో ఉన్న విలువకు కారణం ..సంస్థ పాటించే ఆరోగ్యకర పోటీ విధానం మాత్రమే' అని ఓ నెటిజన్ అన్నారు. 'మహీంద్రా కంపెనీ భారతదేశపు వాస్తవికతను, భారతీయుల మనస్తత్వాన్ని అర్థం చేసుకున్న సంస్థ. కాబట్టి భారత్‌లో దీని పునాది గట్టిగా ఉంది. మార్కెట్‌లో ఆరోగ్యకరమైన వాతావరణం లేకపోతే..కొత్త ఆవిష్కరణలు చేయలేం' అని మరో నెటిజన్ పేర్కొన్నారు.




## చాట్‌జీపీటీకి పోటీగా గ్రోక్-3..
### ప్రస్తుతానికి ఆ యూజర్లకు మాత్రమే!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన కీలక ప్రకటనతో స్పేస్‌ఎక్స్ అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. ఆయనకు చెందిన కృత్రిమ మేధ అంకుర సంస్థ 'ఎక్స్‌ఏఐ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మోడల్‌ను భూమిపైన అత్యంత తెలివైన ఏఐ సాధనంగా మస్క్ అభివర్ణించారు. ఇప్పటికే ఉన్న అన్ని ఏఐ మోడల్ సామర్థ్యాలను ఈ గ్రోక్ 3 అధిగమించిందని విడుదల సందర్భంగా మస్క్ తెలిపారు. చాట్‌బాట్ అధునాతన సామర్థ్యాలను ఆయన పంచుకున్నారు. గణితం, సైన్స్, కోడింగ్ విషయాల్లో గూగుల్ జెమిని, డీప్‌సీక్ బీ3 మోడల్, ఆంత్రోపిక్ క్లాడ్, ఓపెన్‌ఏఐ జీపీటీ-4లను తమ గ్రోక్3 అధిగమిస్తుందని మస్క్ తెలిపారు. ఇప్పుడు ఉన్న చాట్‌బాట్‌ల కంటే 10 రెట్లు ఎక్కువ పనితీరు కనబరుస్తుందని పేర్కొన్నారు. ఎక్స్‌ఏఐలోని ముగ్గురు ఇంజినీర్లతో కలిసి చాట్‌బాట్ విశేషాలు పంచుకున్నారు. గ్రోక్3లో రోజువారీ మెరుగుదల ఉంటుందని చెప్పారు. వారం రోజుల్లో వాయిస్ ఇంటరాక్షన్ ఫీచర్‌ను జోడించనున్నట్లు తెలిపారు. ఈ రోజు నుంచి 'ఎక్స్'లో ప్రీమియం సబ్‌స్క్రైబర్లను గ్రోక్3 సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు ఎలాన్ మస్క్ తెలిపారు. గ్రోక్ 3ని ముందస్తుగా యాక్సెస్ చేయాలంటే ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. దీని ధర ప్రస్తుతం భారత్‌లో నెలకు రూ.1750గా ఉంది. అలాగే, అధునాతన సామర్థ్యాలు, కొత్త ఫీచర్లు కోరుకొనే వారికోసం సూపర్‌గ్రోక్ పేరిట ఓ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌నూ కంపెనీ తీసుకొచ్చింది. గ్రోక్ మొబైల్ యాప్, గ్రోక్.కామ్ వెబ్‌సైట్ యూజర్లు ఈ ప్లాన్లు పొందొచ్చు. అయితే 'ఎక్స్' యూజర్లందరికీ ఈ సదుపాయం దీన్ని ఉచితంగా తెస్తారా? లేదా? అనే దానిపై స్పష్టత రాలేదు.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

**ముంబయి :** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీలు చివరకు ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 76,073.71 (క్రితం ముగింపు 75,996.86) వద్ద ఫ్లాట్‌గా ట్రేడింగ్ మొదలుపెట్టింది. రోజంతా తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంది. ఇంట్రాడేలో 75,531.01 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 20 పాయింట్లు తగ్గి 75,967 వద్ద ముగిసింది. నిఫ్టీ 14 పాయింట్లు నష్టంతో 22,945 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.96 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎంఅండ్ఎం, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌యూఎల్, ఐటీసీ, టీసీఎస్, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్ షేర్లు నష్టపోయాయి. ఎన్టీపీసీ, టెక్‌మహీంద్రా, జొమాటో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, బజాజ్‌ఫైనాన్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.84 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,925.20 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## రూ.81 వేల కోట్లు.. మార్కెట్ దెబ్బకు పెద్ద మదుపర్ల సంపద హుష్‌కాకి!

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గత కొన్ని నెలలుగా తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. దీంతో చాలామంది రిటైల్ ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోలు కరిగిపోయాయి. ముఖ్యంగా కొత్తగా మార్కెట్‌లోకి వచ్చినవారు ఈ నష్టాలు చూసి తలలు పట్టుకుంటున్నారు. సాధారణ మదుపర్లే కాదు.. దేశంలోని పెద్ద పెద్ద మదుపర్లుగా పేరొందిన వారి పోర్ట్‌ఫోలియోలూ ఇందుకు మినహాయింపు కాదని తాజా డేటా చెబుతోంది. సెన్సెక్స్ గతేడాది గరిష్ఠంగా 85 వేల మార్కు దాటింది. నిఫ్టీ సైతం 26 వేల మార్కును అందుకుంది. ఆ తర్వాత మొదలైన అమ్మకాల ఒత్తిడితో రెండు బెంచ్ మార్క్ సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 11 శాతం కరెక్షన్‌కు లోనై ప్రస్తుతం 75 వేల పాయింట్ల వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ ఏకంగా 15 శాతం క్షీణించి 22,800 స్థాయి వద్ద కొనసాగుతోంది. అక్టోబర్ 1 నుంచి పరిగణనలోకి తీసుకుంటే దేశంలో ప్రముఖ మదుపర్లుగా పేరొందిన టాప్-10



వ్యక్తుల పోర్ట్‌ఫోలియోలు రూ.81 వేల కోట్ల మేర నష్టపోయినట్లు ప్రైమ్‌ఇన్ఫోబేస్ నివేదిక చెబుతోంది. అంటే దాదాపు 30 శాతం అన్నమాట. అదే జనవరి 1వ తేదీ నుంచి చూస్తే ఈ మొత్తం 25 శాతంగా ఉంది. డీమార్ట్ పేరుతో రిటైల్ చైన్ నిర్వహిస్తున్న రాధాకృష్ణ దమానీ వ్యాపారవేత్తే కాదు.. ప్రఖ్యాత మదుపరి కూడా. ఆయన సంపద అక్టోబర్ 1 నుంచి దాదాపు 28 శాతం మేర క్షీణించింది. అంటే దాదాపు రూ.64 వేల కోట్లు కోల్పోయారు. ఆయన పోర్ట్‌ఫోలియో విలువ రూ.2.31 లక్షల కోట్ల నుంచి రూ.1.67లక్షల కోట్లకు తగ్గింది. ఒక్క దమానీ మాత్రమే కాదు ప్రముఖ మదుపరి దివంగత రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా కుటుంబం సైతం 18 శాతం విలువను కోల్పోయింది. ప్రస్తుతం ఆ కుటుంబం పోర్ట్‌ఫోలియో విలువ రూ.59,709 కోట్లుగా ఉంది. వీరితో పాటు హేమంత్ కొఠారి 28 శాతం, ఆకాశ్ బన్సాలీ 15 శాతం చొప్పున వారి పోర్ట్‌ఫోలియోలు క్షీణించాయి. ముకుల్ అగర్వాల్, ఆశిష్ ధావన్, నిమేశ్ షా, యుసఫ్ఫాలీ కదేర్, ఆశిష్ కచోలియా, అనిల్ కుమార్ గోయల్ వంటి వారు ఈ టాప్-10 జాబితాలో ఉన్నారు. వీరితో పాటు విజయ్ కేడియా, హితేష్ దోషి, విశ్వాస్ పటేల్, అనుజ్ సేథ్ వంటి పేరొందిన మదుపర్ల సంపదా ఆవిరైంది.

## స్మార్ట్‌టీవీల కోసం జియోటెలీ ఓఎస్

రిలయన్స్ జియో సంస్థ స్మార్ట్‌టీవీల కోసం జియోటెలీ ఓఎస్‌ను తీసుకొచ్చింది. భారతీయ ప్రేక్షకుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తీసుకొచ్చినట్లు కంపెనీ తెలిపింది. స్మార్ట్‌టీవీ కంటెంట్‌ను మరింత మందికి చేరువ చేయడం, ప్రాంతీయ కంటెంట్‌ను అందించడం జియోటెలీ ఓఎస్ ముఖ్య ఉద్దేశం అని కంపెనీ తెలిపింది. అందుబాటు ధరలో ప్రీమియం కంటెంట్‌ను, స్మార్ట్‌టీవీ ఫీచర్లు జియోటెలీ ఓఎస్‌తో సాధ్యమవుతుందని పేర్కొంది. థామ్సన్, కోడక్, బీపీఎల్, జేవీసీ బ్రాండ్లు.. జియోటెలీ ఓఎస్‌తో పనిచేసే టీవీలు ఫిబ్రవరి 21 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నాయని కంపెనీ తెలిపింది. ఈ ఏడాది చివరికల్లా మరిన్ని బ్రాండ్లు ఈ ప్లాట్‌ఫామ్‌పై స్మార్ట్‌టీవీలు తేనున్నాయని పేర్కొంది.




### ప్రధాన ఫీచర్లు

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఈ ఆపరేటింగ్ సిస్టమ్ పర్సనలైజ్డ్ కంటెంట్‌ను సిఫార్సు చేస్తుంది.
- 4కె కంటెంట్ అందించే టీవీల్లోనూ ల్యాగ్ అనే సమస్య ఉత్పన్నం కాదని, స్మూత్ ఎక్స్‌పీరియన్స్ ఉంటుందని తెలిపింది.
- టీవీ ఛానెళ్లతో పాటు ఓటీటీ స్ట్రీమింగ్ యాప్స్, క్లౌడ్ గేమింగ్ వంటివీ లభిస్తాయి. సింగిల్ రిమోట్‌తో అన్ని రకాల కంటెంట్‌ను యాక్సెస్ చేయొచ్చు.
- కొత్త యాప్స్‌కు సపోర్ట్ చేసే విధంగా, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకొంటూ ఎప్పటికప్పుడు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్ అందిస్తామని కంపెనీ చెబుతోంది.
- జియో సంస్థ గతంలో జియోటీవీ ఓఎస్‌ను తీసుకొచ్చింది. జియో సెట్‌టాప్ బాక్సులకు సపోర్ట్ చేసే విధంగా టీవీ ఓఎస్‌ను తీసుకొచ్చారు. తాజాగా తీసుకొచ్చిన జియో టెలీ ఓఎస్‌తో ఆయా బ్రాండ్లు టీవీలను విడుదల చేయనున్నాయి.
- ప్యూర్‌ఈవీతో జియో థింగ్స్ జట్టు
- ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ ప్యూర్ ఈవీతో జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ జియో థింగ్స్ లిమిటెడ్ ఎంవోయూ కుదుర్చుకుంది. దీని ప్రకారం జియో థింగ్స్ స్మార్ట్ డిజిటల్ క్లస్టర్లు, టెలీమ్యాటిక్స్‌ను ఎలక్ట్రిక్ వాహనాల్లో ప్యూర్ ఈవీ నుసంధానించనుంది. అధునాతన ఐవోటీ సొల్యూషన్స్ ద్వారా తమ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనదారులకు మెరుగైన అనుభవాన్ని అందించేందుకు జియోథింగ్స్‌తో జట్టుకట్టినట్లు కంపెనీ తెలిపింది.




## ఇన్ఫోసిస్ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయింది
### - కాగ్నిజెంట్ సంచలన ఆరోపణలు

ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలైన కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్‌ల మధ్య పోరు కొనసాగుతోంది. యూఎస్‌లో ఓ దావాపై ఈ ఇరు సంస్థలు గత కొంతకాలంగా పోరాడుతున్నాయి. ఈనేపథ్యంలో ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ పెద్దఎత్తున ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. తమ హెల్త్ కేర్ సాఫ్ట్‌వేర్ ట్రిజెట్టో నుంచి వాణిజ్య రహస్యాలని ఇన్ఫీ దొంగిలించిందని విమర్శించింది. ఈవిషయాన్ని ఉటంకిస్తూ ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. నాన్ డిస్‌క్లోజర్ అండ్ యాక్సెస్ అగ్రిమెంట్ ద్వారా ట్రిజెట్టో వాణిజ్య రహస్యాలను దుర్వినియోగం చేస్తూ ఇన్ఫోసిస్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిందంటూ కాగ్నిజెంట్ ఆరోపించింది. అంతేకాదు ఈవిషయంపై ఆడిట్ చేసేందుకు ఆ కంపెనీ నిరాకరించిందని కాగ్నిజెంట్ తెలిపింది. హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్ ట్రిజెట్టో నుంచి వాణిజ్య రహస్యాలను ఇన్ఫోసిస్ దొంగిలించిందని ఆరోపించిన కాగ్నిజెంట్ 2024 ఆగస్టులో అమెరికా కోర్టులో దావా వేసింది. ఈ ఆరోపణల్ని ఇన్ఫోసిస్ తిరస్కరించింది. కాగ్నిజెంట్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ బహిరంగంగా ఉన్నాయని తెలిపింది. అంతేకాదు.. ప్రస్తుతం కాగ్నిజెంట్‌లో ఉన్న రవికుమార్.. తమవద్ద పనిచేసిన సమయంలో హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్ విడుదల చేయడాన్ని ఆలస్యం చేశారని ఇన్ఫోసిస్ ప్రత్యారోపణలు చేసింది. కాగ్నిజెంట్‌లో ఉద్యోగం కోసం ఆయన చర్చలు జరిపారని పేర్కొంది. ఇన్ఫోసిస్ అధ్యక్షుడిగా వ్యవహరించిన రవికుమార్ 2022 అక్టోబర్‌లో ఆ సంస్థను విడిచిపెట్టారు. ఆ మరుసటి ఏడాది జనవరిలోనే కాగ్నిజెంట్‌లో సీఈఓగా చేరారు. ఈ రెండు ఐటీ కంపెనీలు ఆరోగ్య సంరక్షణ సేవల రంగంలో పోటీపడుతున్నాయి. ఇన్ఫోసిస్ ఆదాయంలో దాదాపు 7.5 శాతం లైఫ్ సైన్సెస్ విభాగం నుంచి పొందుతోంది.

## రియల్‌మీ నుంచి రెండు కొత్త మొబైల్స్
### ఏఐ ఫీచర్లతో పీ3 ప్రో 5జీ

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ సిరీస్‌లో రెండు కొత్త మొబైల్స్ లాంచ్ చేసింది. ఆకర్షణీయమైన లుక్‌తో దేశీయ మార్కెట్లోకి తీసుకొచ్చింది. రియల్‌మీ పీ3 ప్రో 5జీ, రియల్‌మీ పీ3ఎక్స్ పేరిట వీటిని యూజర్లకు పరిచయం చేసింది. 50 ఎంపీ ప్రధాన కెమెరా, ఆండ్రాయిడ్ 15, 6,000 బ్యాటరీ సదుపాయంతో తీసుకొచ్చిన ఈమొబైల్స్ ధర, ఫీచర్లు ఇవే..

### రియల్‌మీ పీ3 ప్రో 5జీ

రియల్‌మీ కొత్త మొబైల్‌లో 6.83 అంగుళాల 1.5కె కర్వ్‌డ్ అమోలెడ్ డిస్‌ప్లే ఇచ్చారు. 120రిఫ్రెష్ రేటు, 1200 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. ఆండ్రాయిడ్ 15 ఆధారిత రియల్‌మీ యూఐ 6.0తో పనిచేస్తుంది. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జెన్3 కలిగి ఉంటుంది. కెమెరాల విషయానికొస్తే.. 50 ఎంపీ సోనీ ప్రధాన కెమెరా, ముందు వైపు 16 ఎంపీ సోనీ సెల్ఫీ కెమెరా అమర్చారు.ఏఐ బెస్ట్ ఫేస్, ఏఐ ఎరేజ్ 2.0, ఏఐ మోషన్ డెబ్లర్, ఏఐ రిఫ్లెక్షన్ రిమూవర్ వంటి ఏఐ ఫీచర్లు కూడా ఇందులో జోడించారు. ఈ మొబైల్ మొత్తం మూడు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీం 128జీబీ వేరియంట్ ధర రూ.23,999గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీం 256జీబీ వేరియంట్ ధర రూ.24,999గా, 12జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.26,999గా ప్రకటించింది. గెలాక్సీ పర్పుల్, నెబులా గ్లో, సాటర్న్ బ్రౌన్ రంగుల్లో లభిస్తుంది. వీటి విక్రయాలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్నాయి. రియల్‌మీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఫ్లిప్‌కార్ట్ వేదికగా కొనుగోలు చేయొచ్చు. ఎంపిక చేసిన క్రెడిట్ కార్డుల




సాయంతో కొనుగోలు చేస్తే రూ.2వేలు తగ్గింపు పొందొచ్చు.

### రియల్‌మీ పీ3 ఎక్స్

రియల్‌మీ పీ3 ఎక్స్‌లో 6.7 అంగుళాల ఎల్‌సీడీ డిస్‌ప్లే ఇచ్చారు. 120 రిఫ్రెష్ రేటు కలిగి ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6400 చిప్‌సెట్‌తో వస్తోంది. 50 ఎంపీ ప్రధాన కెమెరా, 8ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. ఈ మొబైల్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 6జీబీ ం128జీబీ వేరియంట్ ధర రూ.13,999గా, 8జీబీ ం128జీబీ వేరియంట్ ధర రూ.14,999గా కంపెనీ నిర్ణయించింది. లునార్ సిల్వర్, మిడ్‌నైట్ బ్లూ, స్టెల్లార్ పింక్ రంగుల్లో లభిస్తాయి. ఫిబ్రవరి 28 నుంచి వీటి విక్రయాలు ప్రారంభమవుతాయి. ఎంపిక చేసిన క్రెడిట్ కార్డుల సాయంతో కొనుగోలు చేస్తే వెయ్యి రుపాయలు తగ్గింపు ప్రకటించింది. రెండు మొబైల్స్ వైఫై, బ్లూటూత్, యూఎస్‌బీ టైప్-సీ పోర్ట్ వంటి కనెక్టివిటీ సదుపాయాలతో వస్తున్నాయి.

## రూ.5 లక్షలకు మించినా డిపాజిట్ బీమా!
### పెంపు ప్రతిపాదనల్లో ప్రభుత్వం



**ముంబయి:** బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు వర్తించే బీమా గరిష్ఠ పరిమితిని రూ.5 లక్షల నుంచి పెంచాలనే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని ఆర్థిక సేవల కార్యదర్శి ఎం. నాగరాజు సోమవారం వెల్లడించారు. ముంబయికి చెందిన న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ మోసం బహిర్గతం అయిన కొద్ది రోజులకే, ఈ ప్రతిపాదనపై చర్చలు జరుగుతున్నట్లు ఆయన వివరించడం గమనార్హం. 'డిపాజిట్ బీమా పరిమితిని పెంచాలనే అంశం పరిశీలనలో ఉంది. ప్రభుత్వం ఆమోదించాక దాన్ని అమలు చేస్తాం' అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. ఏదైనా బ్యాంక్, తన ఖాతాదార్లకు డిపాజిట్ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) ఆ మొత్తాన్ని చెల్లిస్తుంది. ఈ మొత్తం రూ.5 లక్షలకు పరిమితం. (2020 వరకు ఇది రూ.లక్షగా ఉండేది) ఇందుకుగాను ఈ సంస్థ బ్యాంకుల నుంచి ప్రీమియాన్ని వసూలు చేస్తుంది. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో ఉన్న 1.3 లక్షల డిపాజిటర్లలో 90 శాతం మందికి డీఐసీజీసీ కింద పూర్తి మొత్తం లభిస్తుంది. బ్యాంక్ పుస్తకాల్లో చూపించిన రూ.122 కోట్ల నగదు వాస్తవంగా లేదనే నిజం తనిఖీలో బయటపడింది. బ్యాంక్ ఫైనాన్స్ జనరల్ మేనేజర్ హితేశ్ మెహతా ఒక స్థానిక బిల్డరుకు ఈ మొత్తాన్ని అక్రమంగా అందించినట్లు తేలింది.

## మంచు మనోజ్ అరెస్టు..?



మంచువారి ఇంట వివాదం కొనసాగుతూనే ఉంది. హీరో మంచు మనోజ్‌ను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. తిరుపతిలోని ఇంట్లో ఉన్న మనోజ్‌ను అదుపులోకి తీసుకుని భాకరాపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కుటుంబ వివాదంలోమోహన్ బాబు చేసిన ఫిర్యాదు ఆధారంగానే అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం. కాగా, భాకారాపేట సమీపంలోని ఉర్జా రిసార్ట్‌లో మనోజ్ బస చేస్తున్నారు. సోమవారం రాత్రి 12 గంటల తర్వాత పెట్రోలింగ్‌లో భాగంగా మనోజ్ వద్దకు వెళ్లిన పోలీసులు.. ఆయన్ను పలు ప్రశ్నలు అడిగారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. ఇక్కడ సెలబ్రిటీలకు అంత సురక్షితం కాదని సూచించారు. అయితే పోలీసుల డ్రామా అంటూ వారి తీరును తప్పుపట్టిన మనోజ్.. నేను ఇక్కడ విశ్రాంతి తీసుకుంటే మీకేంటి ఇబ్బంది అంటూ నిలదీశారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తున్నది.



## సమంత 'సిటడెల్'కు ఐకానిక్ గోల్డ్ అవార్డు

సమంత- వరుణ్ ధావన్ కీలకపాత్రల్లో నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌కు అవార్డు లభించింది. ఐకానిక్ గోల్డ్ అవార్డ్స్‌లో ఉత్తమ వెబ్‌సిరీస్‌గా నిలిచింది. అవార్డును అందుకున్న సందర్భంగా దర్శకుల్లో ఒకరైన డీకే సంతోషం వ్యక్తం చేశారు. సినిమా, వెబ్‌సిరీస్ తీయడం వెనుక చాలా మంది కృషి ఉందని, అవార్డుల రూపంలో మీరు చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలను తెలిపారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ సిరీస్ మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా సమంత, వరుణ్‌ల నటన, యాక్షన్ సన్నివేశాలు సిరీస్‌కు హైలైట్‌గా నిలిచాయి. 'ఫ్యామిలీమ్యాన్', 'ఫర్జీ' వంటి విజయవంతమైన సిరీస్‌లతో అలరించిన దర్శక ద్వయం తెరకెక్కించిన ఈ స్పై థ్రిల్లర్ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అందుబాటులో ఉంది.

## ఛత్రపతి శివాజీగా రిషబ్ శెట్టి..
### కేన్స్‌లో ఫస్ట్ లుక్



తాజాగా ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ జీవిత చరిత్ర 'ఛావా' ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్‌బస్టర్ హిట్‌ను సొంతం చేసుకుంది. శంభాజీ మహారాజ్ పాత్రలో పోరాట యోధుడిగా బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్ తన నటనతో అదరగొట్టారు. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఛత్రపతి శివాజీ జీవితం ఆధారంగా తెరకెక్కనున్న సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమా గురించి దర్శకుడు అప్‌డేట్ ఇచ్చారు. తన టీమ్‌ను ప్రకటించారు. టాలెంటెడ్ హీరో రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో ఛత్రపతి శివాజీ జీవిత విశేషాలతో తెరకెక్కుతున్న చిత్రం 'ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్'. సందీప్ సింగ్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఆయన ఈ సినిమా కోసం వర్క్ చేయనున్న టీమ్‌ను ప్రకటించారు. ఎడిటింగ్, సినిమాటోగ్రఫీ, మ్యూజిక్.. ఇలా అన్ని విభాగాల్లో నిపుణులు ఈ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమాలోని రిషబ్ శెట్టి ఫస్ట్ లుక్‌ను ఈ ఏడాది మే నెలలో జరగనున్న ప్రతిష్టాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. 'ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్'ను హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో సందీప్ సింగ్ తెరకెక్కించనున్నారు. ఇది కేవలం సినిమా మాత్రమే కాదు. అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి, మొఘల్ సామ్రాజ్యాన్ని సవాలు చేసిన ఓ యోధుడి కథ అని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2027 జనవరి 21న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రాన్ని ఏడు భాషల్లో (తెలుగు, హిందీ, కన్నడ, తమిళ్, మరాఠీ, మలయాళం, బెంగాలి) ఒకేసారి విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రిషబ్ శెట్టి 'జై హనుమాన్'తో పాటు 'కాంతార' ప్రీక్వెల్‌తోనూ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.



## ఫౌజీలో యువరాణిగా అలియాభట్

అగ్ర కథానాయకుడు ప్రభాస్, హను రాఘవపూడి కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఫౌజీ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఇమాన్ ఎస్మాయిల్ నటిస్తుంది. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించ నున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్లు సమాచారం. అందుకే ఈ మూవీ టైటిల్ 'ఫౌజీ' అయితే బావుం టుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో రానుండగా బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించను న్నారట. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కీలకమైన బ్రిటిష్ యువరాణి పాత్రలో బాలీవుడ్ నటి ఆలియా భట్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. యువరాణి పాత్ర ఈ సినిమాలో కీలకం కావడంతో.. ఆలియా భట్‌ని తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ నటిస్తున్నాడు.


## ఏడాది నుంచి ఓటీటీలో ట్రెండింగ్..
### 'సలార్' రికార్డుపై స్పందించిన పృథ్వీరాజ్ సుకుమారన్




ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్'. 2023 చివరిలో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకొని కలెక్షన్ల సునామీ సృష్టించింది. గతేడాది ఫిబ్రవరి 16న ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. ఈ యాక్షన్ థ్రిల్లర్ అప్పటినుంచి ఇప్పటివరకూ ఓటీటీలో టాప్ 10లో ట్రెండింగ్‌లో ఉండడం విశేషం. తాజాగా దీనిపై నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ స్పందించారు. దీన్ని అసలు ఊహించలేదన్నారు. "365 రోజుల నుంచి ఇప్పటికీ ట్రెండింగ్. అద్భుతమైన థియేటర్ రన్ తర్వాత మా చిత్రం ఓటీటీలోకి అడుగుపెట్టింది. అక్కడ కూడా చరిత్ర సృష్టిస్తోంది. దీన్ని నేనెప్పుడూ ఊహించలేదు. ఇది కేవలం రికార్డు కాదు.. మా ప్రేక్షకుల ప్రేమ, వారి అభిమానానికి నిదర్శనం. ఈ ప్రయాణం నిజంగా మరపురానిదిగా చేసినందుకు అందరికీ ధన్యావాదాలు" అని అన్నారు. మొదట నెట్‌ఫ్లిక్స్ వేదికగా తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో 'సలార్' అందుబాటులోకి వచ్చింది. ఆ తర్వాత జియో హాట్‌స్టార్ వేదికగా హిందీ వెర్షన్ స్ట్రీమింగ్‌లోకి వచ్చింది. ఇది గతేడాదినుంచి ఇప్పటివరకూ టాప్ 10లో ట్రెండింగ్ అవుతోంది. దీంతో అభిమానులు ఖుష్ అవుతున్నారు. ఎక్స్ వేదికగా టీమ్‌ను అభినందిస్తూ పోస్ట్‌లు పెడుతున్నారు. థియేటర్‌లలో, ఓటీటీలోనూ సందడి చేసిన ఈ యాక్షన్ థ్రిల్లర్ టీవీ ప్రీమియర్‌లోనూ సత్తా చాటిన విషయం తెలిసిందే. దీని హిందీ డబ్బింగ్ వెర్షన్‌ను ఉత్తరాదిన టీవీలో ప్రదర్శించగా అది మిలియన్లకొద్దీ వ్యూస్‌ను సొంతం చేసుకుంది. ఏకంగా 30 మిలియన్ల వ్యూస్‌ను సాధించి రికార్డు నెలకొల్పింది. 2024లో అత్యధిక వీక్షణలు పొందిన టాప్ 3 చిత్రాల జాబితాలో 'సలార్' నిలిచింది. 'సలార్: పార్ట్-1 సీజ్ ఫైర్' భారీ విజయాన్ని అందుకున్న నేపథ్యంలో దీని రెండో పార్ట్ 'శౌర్యాంగపర్వం'పై ఆసక్తి నెలకొంది. దీంతో ప్రశాంత్ నీల్, ఆయన టీమ్ మొదట అనుకున్న స్క్రిప్ట్‌నకు మరిన్ని మెరుగులుదిద్ది 'శౌర్యాంగపర్వం' సిద్ధం చేయనున్నారు. ఇప్పటికే పలు సందర్భాల్లో టీమ్ దీని గురించి మాట్లాడింది.



## నా కెరీర్‌లో ఏదీ ప్లాన్ చేసుకోలేదు : విజయ్ సేతుపతి



సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చి స్టార్‌గా ఎదిగారు విజయ్ సేతుపతి. భిన్నమైన కథలను ఎంచుకుంటూ ప్రయోగాత్మక చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. తాజాగా ఆయన ఓ కాలేజీ ఈవెంట్లో విద్యార్థులతో మాట్లాడారు. వారికి కొన్ని సలహాలిచ్చారు. అలాగే తాను అజిత్‌తో కలిసి స్క్రీన్ పంచుకోకపోవడం గురించి స్పందించారు. సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని విజయ్ సేతుపతి సూచించారు. "సోషల్ మీడియాలో మీరు చూసే ప్రతిదాన్ని నమ్మొద్దు. ఎందుకంటే మీ మనసును లక్ష్యంగా చేసుకొనే అనవసరమైన కంటెంట్ అందులో చాలా ఉంటుంది. తెలివిగా ఆలోచించి ముందడుగు వేయాలి. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సమయం ఎంతో విలువైనది. అది గడిచిన తర్వాత మాత్రమే దాని విలువను గ్రహిస్తారు. సంతోషంగా జీవితాన్ని గడపండి" అని విద్యార్థులకు వివరించారు. విజయ్ సేతుపతి, అజిత్ కుమార్ కలిసి స్క్రీన్‌పై కనిపించాలని చాలామంది అభిమానులు కోరుకుంటున్నారు.

## ఈ చిత్రాన్ని అందరూ చూడండి
### 'అనుజా'పై ప్రియాంక పోస్ట్



ఈ ఏడాదిలో ఆస్కార్ పోటీల్లో నిలిచి భారత్ ఆశలను సజీవం చేసింది 'అనుజా' లఘు చిత్రం. స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన ఈ చిత్రం ఇటీవల నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులోకి వచ్చింది. తాజాగా దీనిపై ప్రియాంక పోస్ట్ పెట్టారు. దీనికి అనూహ్యమైన స్పందన వస్తోందన్నారు. ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. అమెరికాలో విడుదలైన ఈ చిత్రానికి అక్కడి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా పలు అంతర్జాతీయ చిత్రోత్సవాల్లోనూ దీన్ని ప్రదర్శించగా.. కొన్నింట్లో వివిధ విభాగాల్లో విజేతగా అవార్డులు కూడా దక్కాయి. సామాజిక స్పృహతో రూపొందించిన ఈ చిత్రం ఈ ఏడాది ఆస్కార్ అవార్డుల బరిలోనూ నిలిచింది. తాజాగా ఈవిషయాన్ని మరోసారి గుర్తుచేశారు ప్రియాంక. "ప్రతిష్టాత్మక అవార్డుల బరిలో నిలిచిన ఈ సినిమాను అందరూ చూడాలని నేను సిఫార్సు చేస్తున్నా. ఇది అద్భుతమైన చిత్రం" అని పేర్కొన్నారు. ఇదీ అనుజా కథ: దిల్లీకి చెందిన అనుజా అనే తొమ్మిదేళ్ల బాలికది కడు పేద కుటుంబం. చదువుకొనే స్థోమత లేక తన అక్కతో కలిసి అక్కడి ఓ దుస్తుల ఫ్యాక్టరీలో పనిచేస్తుంటుంది. అయినా చదువుకోవాలన్న పట్టుదలతో ఉంటుంది. ఈ క్రమంలోనే పాఠశాల, చదువుకు సంబంధించిన పలు ప్రశ్నలు తన అక్కను అడుగుతుంది. ఈ విషయాలు తెలుసుకున్నాక స్కూలుకెళ్లాలన్న ఆసక్తి తనలో మరింత పెరుగుతుంది. అయితే తన కుటుంబ స్థితిగతులను దృష్టిలోపెట్టుకుని ఏ నిర్ణయం తీసుకోవాలో అర్థంకాక సతమతమవుతు ంటుంది. ఈ క్రమంలోనే అనుకోకుండా అనుజాకు చదువుకొనే అవకాశం వస్తుంది. తదనంతర పరిస్థితులు, అక్కచెల్లెళ్ల మధ్య సరదాగా సాగే సన్నివేశాలను ఆసక్తిగా మలుస్తూ ఈ షార్ట్‌ఫిల్మ్ తెరకెక్కించారు ప్రముఖ దర్శకుడు ఆడమ్ జె గ్రేవ్స్. ఈ ఏడాది మార్చి 2న ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. కోనన్ ఓబ్రియాన్ ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. గోల్డెన్ గ్లోబ్ అవార్డుల్లో సత్తా చాటిన 'ది బ్రూటలిస్ట్', 'ఎమిలియా పెరెజ్' చిత్రాలు అత్యధిక కేటగిరీల్లో నామినేషన్స్ సొంతం చేసుకున్నాయి. అలాగే ఇండియన్ షార్ట్ ఫిల్మ్ 'అనుజా' ఉత్తమ షార్ట్ ఫిల్మ్ (లైవ్ యాక్షన్) కేటగిరిలో పోటీ పడనుంది.

## భాగ్యశ్రీకి వరుస ఆఫర్లు



ఔరా అనిపించే ఔరంగబాద్ అందం భాగ్యశ్రీ బోర్సే బంపర్ ఆఫర్ కొట్టేసింది. తమిళ అగ్ర కథానాయకుడు సూర్య సరసన నటించే ఛాన్స్ ఈ ముద్దుగుమ్మని వరించినట్టు చెన్నై మీడియాలో బలంగా వార్తలొస్తున్నాయి. సూర్య కథానాయకుడిగా తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటైర్టైన్మెంట్స్ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మించనుంది. జీవీ ప్రకాష్‌కుమార్ సంగీత దర్శకుడు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా ఖాయం అయ్యిందట. మే నెలలో షూటింగ్ మొదలు కానున్నట్టు సమాచారం. తొలి సినిమా 'మిస్టర్ బచ్చన్' ఫలితం ఎలా ఉన్నా.. భాగ్యశ్రీబోర్సే మాత్రం అందంతో మార్కులు కొట్టేసి యూత్‌ని కట్టిపడేసింది. అందుకే ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు క్యూ కట్టాయి.

## అల్లుఅర్జున్‌తో రోమాన్స్ చేయనున్న జాన్వీకపూర్

ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ నటించిన పుష్ప-2 మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. పుష్ప తర్వాత బన్నీ ఏం సినిమా చేయబోతున్నాడనే చర్చ సాగుతున్నది. సమాచారం మేరకు అల్లు అర్జున్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఓ సినిమా చేయనున్నాడనే వార్త తెగ వైరల్‌గా మారింది. అయితే, ఈ ప్రాజెక్టు కాస్త ఆలస్యమయ్యే అవకాశం ఉందని.. ఈ మూవీని పక్కన పెట్టి బన్నీ తమిళ ప్రముఖ దర్శకుడు అట్లీతో సినిమా చేయనున్నాడని ప్రచారం జరుగుతున్నది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ, అలనాటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్‌ను హీరోయిన్‌గా తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. చాలారోజులుగా బన్నీతో అట్లీ సినిమా చేయాలనుకుంటున్నాడు. ఇద్దరి కాంబోలో హై యాక్షన్ సినిమా తెరకెక్కించనున్నట్లు టాక్ నడుస్తున్నది. త్వరలోనే వివరాలను ప్రకటించనున్నారు. ఇక అల్లు అర్జున్‌తో జాన్వీ కపూర్ రొమాన్స్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయంపై ఇప్పటి వరకు ఎవరూ అధికారిక ప్రకటన చేయలేదు. జాన్వీ కపూర్ తెలుగులో జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463